మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 27 ఆగస్టు 2024 పేజీలు 8

# ఎదురు చూపులు...!

## - ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ పాలక వర్గం కొలువు దీరెదెన్నడో..?



**ఆత్మకూర్, మేజర్‌న్యూస్:** ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం కోసం ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతలు పాలకవర్గంలో తమకు చోటు దక్కుతుందని ఆశిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ కమిటీ చైర్మన్లను రిజర్వేషన్ ప్రాతిపదికన నియమించారు. ప్రతి రెండేళ్లకోసారి రొటేషన్ పద్ధతిన పదవులను కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతో రిజర్వేషన్లను కొనసాగిస్తుందా, ఆ విధానాన్ని ఎత్తివేస్తుందా అనే విషయమై రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. రిజర్వేషన్లు ఎత్తివేస్తే పోటీదారులు ఎక్కువ అవుతారని భావించిన ప్రభుత్వం రిజర్వేషన్ల విధానాన్ని కొనసాగింపుకే మొగ్గు చూపింది. దీంతో ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఓసీ జనరల్ కు కేటాయించారు.

***పార్లమెంట్ ఎన్నికల కోడ్‌తో బ్రేక్..*** ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో మార్కెట్ యార్డ్ పాలక వర్గం నియామకాలకు బ్రేక్ పడింది. జూన్ 6న పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియడంతో దాదాపు గా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని అన్ని ప్రధాన మార్కెట్ యార్డ్ లలో కొత్త పాలక వర్గాలు కొలువు దీరుతున్నాయి. కానీ... ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ నూతన పాలక వర్గం విషయంలో తాత్సారం జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.




***ఇదీ...ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ పరిధి..*** ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఆత్మకూర్, అమరచింత మండలాలలోని సుమారు 30 గ్రామాలతో ఈ మార్కెట్ కమిటీ కొనసాగుతోంది. జూరాల ప్రధాన ఎడమ కాల్వలతో బాటుగా దాని అనుసంధానం గా ఉన్న ఉప కాల్వలు, అమరచింత లిఫ్ట్, చంద్రగడ్ లిఫ్ట్, రామన్ పాడ్ రిజర్వాయర్ వంటి సాగునీటి వనరులను ఉపయోగించుకుని దాదాపుగా 6వేల ఎకరాల లో వరి పంట ను రైతులు సాగుచేస్తారు. ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోకి అమరచింత ఉపమార్కెట్‌గా చేసి

2లో

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే హైడ్రా

## - యంపీ డీకే అరుణ



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే, తమ వైఫల్యాల నుండి ప్రజలను పక్కదారి పట్టించేందుకు హైడ్రాకు తెరలేపారని పాలమూరు పార్లమెంటు సభ్యులు డీకే అరుణ అన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన నిర్మాణాలకు అధికారులు అనుమతి ఇచ్చారని, అప్పుడు సక్రమమైనవన్నీ ఇప్పుడు అక్రమం ఎలా అవుతాయో ముఖ్యమంత్రి వెల్లడించాలన్నారు. పట్టణంలో బీజేపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ%ూ% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేసీఆర్ జైల్లో వేయడం బాధాకరమని, ఆ కక్ష్య ఉంటే కేసీఆర్ పైన, కేటీఆర్ పైన,వారి కుటుంబంపైన చూపించాలి తప్ప%ూ% ఇతరులపై చూపించడం తగదన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదని, అందుకే ప్రజల దృష్టి మళ్లించేందుకు హైదరాబాద్ హైడ్రా డ్రామాలాడుతున్నారని డీకే అరుణ ధ్వజమెత్తారు.ప్రభుత్వ పాలనపై దృష్టి సారించాలని ఆమె ముఖ్యమంత్రికి సూచించారు. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టుల కింద పునరావాసం కల్పించాల్సిన గ్రామాల సమస్యలపై ముఖ్యమంత్రి రివ్యూ నిర్వహించి రోజులు గడుస్తున్నప్పటికీ అతీగతీ లేదన్నారు. వెంటనే పునరావాస సమస్యలు పరిష్కరించాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, నాయకులు కర్ని స్వామి, జి.ప్రసన్న బలరాం రెడ్డి, బాల్చేడ్ మల్లికార్జున్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### క్రమశిక్షణకు మారుపేరు

# దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి

## - మఖ్తల్ ట్యాంక్ బండ్ పై నర్సిరెడ్డి విగ్రహా పునఃప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న యం.పి, ఎమ్మెల్యేలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** క్రమశిక్షణకు మారుపేరు దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి అని పాలమూరు పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ అన్నారు. దివంగత చిట్టెం నర్సిరెడ్డి 75వ జయంతి సందర్భంగా మక్తల్ పట్టణంలోని మినీ ట్యాంకర్ వద్ద విగ్రహ పునఃప్రతిష్ట ప్రారంభోత్స వం వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో కలిసి సోమవారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ... మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, పంచాయతీ సమితి అధ్యక్షుడిగా మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని నర్సిరెడ్డి సేవలను కొనియాడారు. ఆయన కృషివల్లే కృష్ణానదిపై లెఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ప్రారంభిం చుకోవడం జరిగిందని సంగంబండ రిజర్వాయర్ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. నేడు నియోజకవర్గం సస్యశ్యామలం కావడానికి నర్సిరెడ్డి పాత్ర మరువలేనిదన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లా డుతూ అభివృద్ధికి ఆదర్శప్రాయుడుగా తన రాజకీయ జీవితంలో సాగిందని సోమవారం ఆయన జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం

మిగతా 2లో

# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

## - ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని బాదేపల్లి రంగనాయక స్వామి, గంగాపూర్ చెన్నకేశవ స్వామి, ఊర్కొండ పేట ఆంజనేయ స్వామి ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల కేంద్రంలోని బాదేపల్లి పెద్దగుట్టపై గల రంగనాయక స్వామి దేవాలయాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష అడుగులు లక్ష్యంగా కొనసాగుతున్న శ్రావణ మాస ఉత్సవాలకు అందిన ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రంగనాయక స్వామి దేవాలయానికి వేల ఏళ్ళ చరిత్ర ఉందన్నారు . ఈ దేవాలయానికి అన్ని సౌకర్యాలను కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని తెలిపారు. ఈ పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యతని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దేవాలయ అభివృద్ధి పనులకు నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే జడ్చర్ల నియోజకవర్గంలోని



మిగతా 2లో

## ఎదురు చూపులు..!

(మొదటి పేజీ తరువాయి)

అక్కడే ధాన్యం నిల్వల కోసం గిడ్డంగులు నిర్మాణాలు కూడా చేపడుతున్నారు.

**తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న ఆశవాహులు..**

ఆశావాహులు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తనదైన శైలిలో ఆచితూచి వివరిస్తున్నారని తెలిసింది. ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఆశిస్తున్న వారిలో కాంగ్రెస్ నాయకులు అయూబ్ ఖాన్, కె. రామ లక్ష్మారెడ్డి, రహమతుల్లా, మేడపల్లి బాలకృష్ణారెడ్డి, మూలమల్ల వినయ్ కుమార్ రెడ్డి, మూలమల్ల ప్రతాపరెడ్డి లు ఉన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఊర్కొండ ఆంజనేయస్వామి దేవాలయాన్ని, గంగాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. తొందర్లోనే ఒక మంచి కమిటీని ఏర్పాటు చేసి కమిటీ ద్వారా దేవాలయ అభివృద్ధి కి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి గూడ మాజీ సర్పంచ్ శశికళ, కావేరమ్మ పేట మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు అశోక్ యాదవ్, బాద్మి ధ్రువ, పాత బజార్ వంశిచారి, 6 వ వార్డ్ కౌన్సిలర్ రమేష్,10 వ వార్డ్ కౌన్సిలర్ రాజు, సుంకసారి సంధ్య,కాల్వ రాంరెడ్డి సతీమణి రాధిక, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)



సంతోషదాయమని. నర్సిరెడ్డి విగ్రహావిష్కరణ వేడుకల్లో పాల్గొన డం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మక్తల్, నారాయణపేట నియోజకవర్గం బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు చిట్టెం కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పశు బీమా ఉన్నట్టా.. లేనట్టా?

### - పశు యాజమానుల ఆవేదన



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లాలో పశుబీమా పథకం ఉన్నట్టా.. లేనట్టా..? అనే ప్రశ్నకు పశుసంవర్ధక శాఖ అధికారులు చెప్పాలని పశువు, గొల్ల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఉంటే ఎందుకు పశువులకు ఎందుకు బీమా చేయడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. పశు నష్టపరిహారం పథకాన్ని జిల్లా లో ఎందుకు అమలు చేయడం లేదు అని అంటున్నారు. ఈ బీమా పథకం గత కొంత కాలం క్రితం అమలు చేసినా అధికారులు ఇప్పుడు అధికారులు పథకానికి నీళ్లొదిలారు. గత కొన్నిరోజుల నుంచి పశువులకు అధికారులు బీమా చేయడం మానివేశారు. అధికారులను ఎందుకు బీమా చేయడం లేదని రైతులు ప్రశ్నిస్తే వారి వద్ద సమాధానం లేదు. మరలా ఎప్పుడు మొదలవుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఈ లోపు మా పశువులు చనిపోతే మా పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. మేలుజాతి పాలిచ్చే ఆవు కాని, గేదె కానీ సుమారు రూ.లక్ష వరకు ఉంది. గొర్రెలు పదిహేను నుండి పద్దెనిమిది వెళ్ళ లో ధర వుంటుంది. గత ప్రభుత్వం లో పశువులకు భీమా తో యజమానికి సహాయం అందించేది. ప్రస్తుతం అదికూడా ఆపేశారు. ఎందుకు ఆపేశారో తెలియక రైతులు ఆయోమయంలో పడ్డారు. అధికారుల నుంచి సరైన సమాధానం రావడం లేదు. అసలు పథకం ఉందా లేదా ఉంటే ఎందుకు చేయరని రైతులు వాపోతున్నారు. బీమా పరిహారాన్ని చెల్లించే విధంగా అధికారులు అవగాహన కల్పించి మళ్లీ పశు భీమా పథకాన్ని పునః ప్రారంభించాలని యజమానులు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గెల్వ లాంబ మాత ఉత్సవాలు





**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత ఉత్సవాలను భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. శ్రావణమాసం పంచమి షష్టి సప్తమి రోజులలో జాతర ఉత్సవాలను ఎంతో నియమనిష్టలతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. కోరిన కోరికలు తీర్చే అమ్మవారికి మహిళ లు గండ దీపాలు నైవేద్యాలను సమర్పించుకుంటున్నారు. శ్రీ గెల్వలాంబ మాత జాతర ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులుగా కులాల వారీగా మహిళలు బోనాలను అలంకరించుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ ప్రాంత రైతులు తమ ఎద్దుల బండ్లతో పాటు ఇతరులు తమ వాహనాలను ఆలయం ఈ చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా రాత్రి వేళల్లో బతుకమ్మలు కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాజీ జెడ్పిటిసి కెవిన్ రెడ్డి నాయకులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలుగువారు బోనాలతో పాటు ఎద్దుల బండ్లు వాహనాలను ఆలయం చుట్టు ప్రదర్శనలు చేసి అమ్మ వారినిదర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ గెల్వలాంబ మాతను ఈ ప్రాంత భక్తులే కాకుండా నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల నుండి భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొనుటకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. నేడు జరిగే రథోత్సవ కార్యక్రమానికి భక్తాదులందరూ సహకరించి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ అందుగుల వెంకటస్వామి కోరారు.

# ముదిరెడ్డిపల్లిలో కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** కోరిన కోర్కెలు తీర్చే కోట మైసమ్మ తల్లి గ్రామ ప్రజలను చల్లగా చూడాలని ఆకాంక్షిస్తూ సోమవారం రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామంలో కోట మైసమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అలాగే శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో శ్రీ సీతారాముల స్వామివారి విగ్రహ మూర్తులను ప్రతిష్టించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన అమ్మవారి బోనాల్లో చిన్నా పెద్ద అనే తేడా లేకుండా భక్తి చేతులతో నిర్వహించారు. అనంతరం పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నట్లు తెలిపారు. అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజల అందరిపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని కొలిచామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అసిపె దీర్ఘ కావ్యం ఆవిష్కరణ



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మండలంలోనివనపట్ల గ్రామంలో కవి వనపట్ల సుబ్బయ్య రచించిన అసిపె దీర్ఘ కావ్యాన్ని సోమవారం సుబ్బయ్య తండ్రి బాలయ్య ఆవిష్కరించారు. (అసిపె అంటే మంగలి పొది, క్షవరం పెట్టె)అసిపె దీర్ఘకావ్యంలో మంగలివృత్తి గురించి రాసిన సమగ్ర కావ్యం ఇది.క్షవరం, వాయిద్యం,వైద్యం,మంత్రసానిగా వివిధ సేవలందించిన మంగళ్ల సాధకబాధకాలను ఏ కరువు పెడుతూ, సమాజంలో మంగళ్లు చేసిన అనేక సేవలను వివరించే కావ్యం. ఒక వృత్తి జీవితాన్ని ఒక కులం ఎదుర్కొన్న సంక్షోభ పరిస్థితులను ఒకే కవితలో వ్యక్తపరచడం గొప్పగా ఉంది. మంగళ్ల ఆత్మ గౌరవాన్ని సంస్కృతిని ప్రతిధ్వనిస్తూ, కులవృత్తి జీవన చరిత్రను కవిత్వంగా రాయడం, వివిధ కోణాల్లోంచి వివిధ ఉద్యమల్లో మంగలి వారిపాత్రను, నాదస్వర సంగీత ప్రాశస్త్యాన్ని సమగ్రంగా కవిత రాయడమే గాకుండా తరతరాలుగా హక్కులుగా రావలసిన వాటాలను ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలను రాయడం అభినందనీయమని అన్నారు.అసిపె దీర్ఘకావ్యాన్ని సుబ్బయ్య తన తండ్రిబాలయ్యకు అంకితమిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందికొండ మోహన్, మన్యపు రెడ్డి హెచ్ రమేష్ బాబు,వహీద్ ఖాన్, ఎదిరెపల్లి కాశన్న, ముచ్చర్ల దినకర్. వెన్నచెర్ల సుబ్బయ్య మొల్గర చిన్నకృష్ణ, నర్సింహ్మా, సుదాకర్, గొడుగు బాలపీరు,శ్రీనువాసులు సిద్దూ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# 28న లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల లోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఎంపీసీ బైపిసి గ్రూపుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈనెల 28 తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించ నున్నట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి సోమవారం తెలిపారు. 2024 -25 విద్యా సంవత్సరంలో లింగాల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంఅంఅం8 సీట్లు మిగిలాయని తెలిపారు. ఎంపీసీలో ఎస్సీ 4 ,ఎస్ టి 1, ఎస్సీసీ 1, మైనార్టీ 1, బైపిసి బిసి 1 కౌన్సిలింగ్ హాజరై విద్యార్థులు మార్చి 2024 తెలంగాణ ఎస్ఎస్ సీ బోర్డు నిర్వహించు పబ్లిక్ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. టిసి, బోనఫైడ్, ఆధార్ ,కుల, ఆదాయ ధ్రువపత్రాలు,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాల్సి ఉంటుంది కాబట్టి వాటిని తీసుకొని సకాలంలో కళాశాల హాజరు కావాలని ఆయన కోరారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని సత్కరించిన గౌడ సంఘం



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలో శ్రీ వెంకట లక్ష్మమ్మ తల్లి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ మహిళా సిబ్బందికి చీర , వాయినాలలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు నోముల రాజారాం గౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రం చేసే మహిళా మాతలను గౌరవించుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపధ్యక్షుడు నోముల తిరుపతయ్య గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జగన్ గౌడ్ , ఉత్సవ కమిటీ కోశాధికారి మడ్డి హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

## కూలీలకు సమగ్ర వ్యవసాయ చట్టం తేవాలి

### - అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



**అమరచింత, మేజర్ న్యూస్:** వ్యవసాయ కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ చట్టాన్ని తేవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లెలో వ్యవసాయ కూలీలతో సమావేశమై ప్రసాద్ మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించి 600 రూపాయలు రోజుకూలి ఇచ్చేటట్టు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన కూలీలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కూలీలకు 10వేల రూపాయల పింఛన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాములు, అంజన్న, కురుమూర్తి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్స్‌ను విడుదల చేయాలి

### - ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్




**అమరచింత, మేజర్ న్యూస్:** విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతూబ్ డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కుతూబ్ మాట్లాడుతూ2021-22 సంవత్సరం నుంచి విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ ను ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. దాదాపు 8 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నావని ఆయన తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం విద్యా దోపిడి చేస్తూ విద్యార్థులకు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆందోళన చెందారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకుండా యాజమాన్యం మొండి వైఖరిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ఏఐ వై ఎఫ్ నాయకులు విజయ్, నవాబ్, విశాల్, అనురాగ్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఐఎన్‌టీయూసే

### - ఐఎన్‌టియూసి రాష్ట్ర అధ్యక్షులు డా. బుద్ధారం మురారి



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** కార్మికుల హక్కుల సాధన కోసం చిత్తశుద్ధి తో పనిచేస్తున్నామని ఐఎన్ టియూసి రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు డాక్టర్ డాక్టర్ బుద్ధారం మురారి, కె.బోరింగ్ శ్రీనివాస్ లు పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీ లో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు స్వామినాథ్ జైస్వాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సు కు హాజరై మాట్లాడారు. అనేక ప్రభుత్వరంగ సంస్థలు స్థాపించి దేశంలోని లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించింది ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్సే నని అన్నారు. సామాజిక భద్రత కోసం కార్మిక చట్టాలు తీసుకువచ్చామని, కార్మికుల సామాజిక, ఆర్థిక దోపిడీ, అసమానతలను తొలగించడంలో పూర్తి ఉపాధి కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. బీజేపీ పాలనలో కార్మికులకు హక్కులు, సంక్షేమం, భద్రత లేకుండా పోయిందని వారు ఆరోపించారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని పున ప్రతిష్ట చేయాలి



**ఐజ మేజర్ న్యూస్:** సోమవారం రోజు దళిత సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మున్సిపల్ చైర్మన్ కలిసి ఐజ పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం పున ప్రతిష్ట చేయాలని చైర్మన్ తో చర్చించారు. చైర్మన్ మాట్లాడుతూ ఐజ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాన్ని పునప్రతిష్ట చేయడానికి ప్రయత్నిస్తా నని దళిత సంఘ నాయకులకు అఖిలపక్ష వివిధ వివిధ పార్టీల నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# స్థలాల రిజిస్ట్రేషన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - తెలంగాణ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ , గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన పాత ఇండ్లు ,స్థలాల రిజిస్ట్రేషన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ నిమిత్తం జారీ చేసిన జీవోల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని జీవోలను ఎత్తేస్తామని ఎలాంటి ఎల్ఆర్ఎస్ లు, బీఆర్ఎస్ లు ఉండవని ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గత ప్రభుత్వం జారీ చేసిన సర్కులర్లను సవరించి ప్రజలు ఇబ్బందులను గుర్తించి ప్రజలకు రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలని, ఇట్టి జీవోల వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఎప్పుడో తాతల కాలంలో కట్టిన ఇండ్లు ఇప్పుడు అన్నదమ్ముల భాగ పరిష్కారం చేసుకుంటే రిజిస్ట్రేషన్ కు రావాలంటే దానికి ఎలాంటి పాత లింకు డాక్యుమెంట్ కానీ ఇంటి పర్మిషన్ కానీ ఉండదని, ఇప్పుడు ఉన్న ఈ జీవోల ప్రకారం ఖచ్చితంగా లింకు డాక్యుమెంటు లేదా ఇంటి పర్మిషన్ ప్రజలు సమర్పించాల్సి వస్తుందని, అన్నదమ్ములు ఆస్తులు పంచుకున్న వారి వారి ఇండ్లను వాళ్ళు స్వాధీన పరచుకున్న అటువంటి ఆస్తులు రిజిస్ట్రేషన్ జరగడం లేదని, గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నెంబరు గ్రామ పంచాయతీలో అసెస్మెంట్ ఉంటుంది కాబట్టి అంత స్థలాన్ని మాత్రమే గ్రామ కార్యదర్శులు ధృవీకరిస్తున్నారని అన్నారు. వారి ఇంటి ముందు గల స్థలం అలాగే ఇంటి పక్కన ఉన్న దొడ్డి స్థలం ఇలాంటివి గుర్తించకపోవడం వల్ల అట్టి రిజిస్ట్రేషన్లు కూడా జరగక ప్రజలు నానా తంటాలు పడుతున్నారని తెలిపారు. దీనివల్ల ఉమ్మడి కుటుంబ ఆస్తులు పూర్వికులు సంపాదించిన ఆస్తులు అన్నదమ్ములు పంచుకోవడానికి కానీ అలాగే కూతుళ్లకు పెళ్లిలో ఇచ్చిన స్థలాలు రిజిస్ట్రేషన్ చేసే విషయంలో గానీ చాలా గొడవలు కుటుంబాల మధ్యన జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల కు సంబందించి కొన్ని ప్రత్యేక నియమ నిబంధనలు రూపొందించాయని ఆయన అన్నారు. సర్క్యులర్ 256 లేదా 257 ప్రకారం పార్ట్, నాన్ లే అవుట్, చెయ్యొద్దని, అదే విధంగా ఇంటి రిజిస్ట్రేషన్ కు అనుమతి పత్రం , బ్లూ ప్రింట్, యాజమాన్య పత్రాలు జత చేయాలనే నిబంధన పెట్టారని ఆయన తెలిపారు. పత్రిక సమావేశంలో బండారు కుమారస్వామి, ఆదిల్, ఉండెకోటి శ్రీకాంత్, సందా రమేష్, బత్తిని మధుసూదన్ రెడ్డి, చిలక లక్ష్మీనారాయణ, సురేష్, భాను యాదవ్, కళ్యాణ్, మహేందర్, గణేష్, ఉండెకోటి మహేష్, సందీప్, శ్రీకాంత్, నందిమల్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మదనాపురం కాంగ్రెస్ నేత వడ్డె రాములుకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

### - కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రానికి చెందిన మలిదశ ఉద్యమ నాయకులు , కాంగ్రెస్ నేత వడ్డె రాములు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. హైదరాబాద్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి నివాసంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన వడ్డె రాములు తెలంగాణ విశిష్టతను , అవసరాన్ని ప్రజలకు వివరించి ఉద్యమ స్ఫూర్తిని ప్రజలలో నెలకొల్పారని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కొనియాడారు. అనంతరం మదనాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వడ్డె రాములును ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ నారాయణ, కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి, నాయకులు హనుమంత్‌రావు, సత్యం, లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ కొండన్న , మనివర్ధన్, రాములు గౌడ్ తదితరులు ఉన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణ ఏకైక పరిష్కారం

### - జోగులాంబ గద్వాల జిల్లా యూటీఎఫ్ ఉపాధ్యక్షులు డి రమేష్




**అలంపూర్ మేజర్ న్యూస్:** పాత పెన్షన్ పునరుద్ధరణ ఏకైక పరిష్కారం అని యూనిఫైడ్ పెన్షన్ స్కీం మరో భ్రమే అని జోగులాంబ గద్వాల యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డి రమేష్ అన్నారు. అలంపూర్ పట్టణ కేంద్రంలోని సోమవారం రోజు టీ.ఎస్ యు.టి.ఎఫ్ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డి రమేష్ మాట్లాడుతూ సి.పి.ఎస్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ విధానము మసిపూసి మారేడు కాయ చేయడమే అని దానిని అంగీకరించే ప్రసక్తే లేదని పాత పెన్షన్ విధానం పునరుద్ధరించడమే ఏకైక పరిష్కార మార్గం అని తెలిపారు. (25-08-2024) నాడు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త పేరుతో ఇచ్చిన ప్రకటనకు స్పందిస్తూ, ఈ ప్రకటనను టీ.ఎస్ యు.టి.ఎఫ్ నాయకులు విడుదల చేశారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు 50% పెన్షన్ గ్యారెంటీ చేస్తున్నట్లు, సర్వీస్ లో మరణించిన ఉద్యోగస్తుల కుటుంబ సభ్యులకు 60% ఫ్యామిలీ పెన్షన్ ప్రకటించినప్పటికీ చందా తో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవడం పైగా సి.పి.ఎస్ లో చేరడం ఐచికం అని పేర్కొనడంలో అసలు మోసం ఉందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు టీ.ఎస్. యు.టి.ఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముడుగారు, మండల కోశాధికారి రాజకుమార్గారు ,సీనియర్ నాయకులు ఏ. వెంకటేశ్వర్లు , సి మద్దిలేటి స్వామి వెంకటేశ్వర్లుగారు, సుందరరాజు ,ముస్తాక్ అహ్మద్ , వెంకట్రాముడు బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

### - ప్రభుత్వం తరపునుంచి రూ. 5 లక్షల అందజేస్తాం - కుటుంబానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ పట్టణ కేంద్ర ంలో ఆదివారం రోజు విద్యుత్ స్తంభం పడి మహేష్(4) అనే బాలుడు మృతి చెందడంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో బాలుడు మృతి చెందాడని ఆ కాలనీ ప్రజలు అలంపూర్ ప్రజలు విద్యుత్ అధికారులపై మండి పడ్డారు. ఆలంపూర్ పట్టణమంతా శోక సముద్రంలో ఉండడంతో విద్యుత్ అధికారు లు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం రోజు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వడ్డేపల్లి విద్యుత్ ఏ,ఈ, సుబ్బరాయుడు అలంపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలతో చర్చించి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు . విద్యుత్ శాఖ నుండి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యేకి స్పష్టంగా ఆమె ఇవ్వడం జరిగింది . అనంతరం హాస్పిటల్ లో ఉన్న మహేష్ మృతదేహానికి సోమవారం రోజు పోస్టుమార్టం నిర్వహించారు. మహేష్ మట్టి ఖర్చులపై అలంపూర్ 20 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సాయం అందజేశారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో సోమవారం నాడు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వైష్ణవ దేవాలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు ముఖ్యంగా బాల బాలికలకు శ్రీకృష్ణుని అవతారం తో అలంకరించారు శ్రీకృష్ణునికి ఇష్టమైన వంటకాలను చేసి పూజించారు గ్రామాల్లో యాదవులు ఉట్లు కొట్టారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

**ఐజ మేజర్ న్యూస్:** ఐడియా పట్టణ కేంద్రంలో ని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సోమవారం రోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్వహించారు. శ్రీకృష్ణ ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు చక్కటి వాతావరణంలో ఎంతో చక్కటి ప్రదర్శనను చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్ లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో స్కూల్ పిల్లల్ని అలరించారు. పాఠశాల ఆవరణంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం యాదవుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను యాదవ సంఘం యువకులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని దేవాలయం నుంచి ర్యాలీ నిర్వహించి గ్రామంలోని వీధుల గుండా తిరుగుతు అనంతరం ఉట్లు కొట్టారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు , గోపికల వేషాధారణలు ధరించి ఆటపాటలతో అలరించారు.

**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గంగారం,వట్టెం, వడ్డేమాన్, ఖానాపూర్, పాలెం గ్రామాల్లోశ్రీకృష్ణునికి అభిషేకాలు, పంచామృతాలు, విశేష పూజలు, గీతా పారాయణం, కుంకుమార్చనలు నిర్వహించారు. కొన్నిచోట్ల అర్ధచాతుర్మాస్య వత్రాన్ని నిర్వహించారు. ఆలయాల వద్ద సాయంత్రం ఉట్లు కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండలంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు చిన్నారులకు వారి వారి తల్లిదండ్రులు బాలకృష్ణుని వేషధారణలతో అలంకరింపజేసి వేడుకలను జరుపుకున్నారు అనంతరం మండల కేంద్రంలో యాదవుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉట్ల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు.

**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూర్ గ్రామంలో నంద గోపాల కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలో ఊరేగింపుగా సాగారు. ఈ కార్యక్రమంలో కొన్నూర్ యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం శ్రీ కృష్ణు నికి జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించున్నారు కార్యక్రమంలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మార్గదర్శ విద్యాలయంలో సోమవారం ఘనంగాశ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకున్నారు. పాలవుట్ల కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థ ప్రసాదములు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.నర్సింలు, పాఠశాల మేనేజ్మెంట్ అధ్యక్షులు గిన్నె ప్రహల్లాద రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వనిత, ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు,నాగేశ్వరి, నర్మద, వెంకటయ్య గౌడ్, రమేష్ గౌడ్ ,మహేష్, మనోజ్ కుమార్, రేణుక లింగంపల్లి, మాగనూరు రేణుక, తరుణ, సంతోషి, మహేశ్వరి, శిశుర్. విద్యార్థులు విద్యార్థినిలు, విద్యార్థులతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**మదనాపురం,మేజర్‌న్యూస్:** మండలకేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకోలు, నర్సింగపురం, నెల్విడి,శంకరమ్మ పేట, దంతనూర్, కొన్నూర్ తదితర గ్రామాలలో సోమవారం ప్రజలు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, యాదవసోదరులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.

**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. వేడుకలకు పాఠశాల డైరెక్టర్ కె.యన్.వి. రవి ప్రకాశ్ ప్రిన్సిపల్ పి. నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం ఈ వేడుకలను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ అంగన్వాడి-3 లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆటపాటలతో, పిల్లల సందడితో జరిగాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులచే శ్రీకృష్ణుని గోపికలు వేషాధారణతో ఆటపాటలతో కార్యక్రమం జరిగింది. పాల్గొన్న వారు తల్లులు సువర్ణ, గాయత్రి, రవళి, కవిత, అంగన్వాడి టీచర్ మంజులా రాణి తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలకు వారి ఆహ్వానం మేరకు పాల్గొని పల్లకి సేవలో పాల్గొనడం జరిగింది. ప్రజా సంక్షేమం కోసం సంస్కృతిక కార్యక్రమాలు ఎంతో గానుదోహదపడతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ కొనియాడారు, యావత్తు ప్రజానీకానికి శ్రీ కృష్ణాష్టమి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, రాంపురం సహదేవుడు,రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.

**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధి లోని గ్రామాలలో సోమవారం నాడు ప్రజలు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, యాదవుల కులదైవమైన శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు, ముఖ్యంగా ఉ ట్లు కొట్టే కార్యక్రమం ప్రజలను ఎంతో ఆకట్టుకుంది, పదర కేంద్ర కేంద్రంలో శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పదర మండల కేంద్రంలోని పురవీధుల గుండా బైకు ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు, సోదరీమణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






















సూర్య
www.suryaa.com



## ఘనంగా విశ్వహిందూ పరిషత్ షష్టాబ్ది ఉత్సవాలు




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి నేటికి అరవై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అచ్చంపేట ప్రఖండ అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు వేంకటేశ్వర శర్మ స్థానిక ఓం చౌరస్తాలో పతాకాన్ని ఆవిష్కరించి, అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలతో జాతి సమైక్యతకు మనమంతా కృషి చేయాలని తెలిపారు. తదనంతరం స్థానిక సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో పరిషత్ షష్టాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అదే విధంగా చిన్నారులు చిన్నికృష్ణ ,గోపికల వేషధారణలో నృత్య ప్రదర్శనతో, కోలాటాలతో అలరించి శ్రీకృష్ణ జన్మాష్టమిని జరుపుకున్నారు కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గౌరవాధ్యక్షులు డా.బంధం బాల్ నారాయణ,జిల్లా అధ్యక్షుడు సుధాకరయ్య, ప్రాంత సమరసతా ప్రముఖ్ దామోదరశెట్టి,వీరబొమ్మ లక్ష్మి నరసింహస్వామి, కార్యదర్శి కమలేకర్ నాగేశ్వర్ రావు,సహాధ్యక్షులు కోట భాస్కర్,మహేశ్ చారి,పాండురంగం, భజరంగ్ దళ్ ప్రముఖ్ శివచంద్ర,మాతృ శక్తి విభాగ్ ప్రముఖ్ హేమలత, కట్టా ప్రభాకర్ రెడ్డి, మండికారి బాలాజీ,పెద్ది మురళి, సాయిలీల, నిరంజన్, సింగోటం, వెంకటేష్, ప్రమోద్ ప్రసాద్, శ్రీనివాసులు, పుర ప్రముఖులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో బోనమెత్తిన మహిళలు



**లింగాల, మేజర్ న్యూస్ :** గ్రామ దేలతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల కేంద్రమైన లింగాలలో బోనమెత్తిన మహిళలు సోమవారం పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు. అంగరంగ వైభవంగా జరిగిన బోనాల పండుగకు బంధు మిత్రులు తరలిరావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామంలో మహిళలు ఇంటికో బోనం తీశారు. మహిళలు బోనం కుండలను అందంగా అలంకరించుకుని తలపై ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జమటిక నాదులు, డప్పు చప్పుళ్ల మధ్య శక్తి పూజారి బైండ్లగిరి ఆధ్వర్యంలో బృందం ప్రదర్శించిన ఆటపాటలు సాంప్రదాయ నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు, యువకుల కోలాటాలు, భక్తి గీతాల మధ్య ప్రధాన వీధులలో సాగిన బోనాల ఊరేగింపు అందరిని అలరించాయి. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని, గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడలని భక్తులు పోచమ్మ అమ్మవారిని వేడుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య ,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, భగవాన్ రాజు, పూజారి భాస్కర్,రాజల్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవలను మరువలేం
### -డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** నిరుపేదలు, అభాగ్యులకు మదర్ థెరిస్సా అందించిన సేవలను మరువలేమని డీసీసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లి లో సోమవారం మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బెనహర్ మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం మదర్ థెరీసా అని కొనియాడారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలు చేసి ప్రపంచంలోనే గొప్ప మానవతావాదిగా గుర్తింపు పొందారని అన్నారు. ఆమె తన జీవితాన్ని నిరుపేదల కోసం త్యాగం చేశారని అన్నారు. మదర్ థెరీసా ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఫాదర్ ఆల్లం మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

### - 10 ఏళ్ల పాలనలో చేసింది ఏమి లేదు - కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పై మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లు హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పై అబాండాలు వేయడం బిఆర్ఎస్ నేతలకు తగదన్నారు. ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో కల్వకుర్తి అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ సత్యం లు ఏమి చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. కమిషన్ల కోసమే జైపాల్ యాదవ్, సత్యం లు పనిచేశారని ఆరోపించారు. ఆలీబాబా 40 దొంగలు అన్నట్లుగా వారి తీరు ఉన్నదని ఎద్దేవ చేశారు. స్థాయికి మించి మాట్లాడడం సత్యం కు తగదని చురకలంటించారు. అధికారం కోల్పోయిన బాధలో బిఆర్ఎస్ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో ఆ పార్టీ దుకాణం బంద్ కావడం ఖాయమని ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లు జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఎమ్మెల్యే నారాయణరెడ్డి సహకారంతో నియోజక వర్గ అభివృద్ధికి వందల కోట్లు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కె ఎల్ ఐ ద్వారా రైతాంగానికి సాగునీరు అందిస్తూ, ప్రభుత్వ సహకారంతో భూ నిర్వాసితులకు అండగా నిలిచిన ఘనత ఎమ్మెల్యే కే దక్కిందన్నారు. అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి లను పలచన చేసే కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు పూనుకోవడం సిగ్గుచేటన్నారు. నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్దే కల్వకుర్తిలో నేటికీ కనిపిస్తుందన్నారు. ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మూడింటిని ఇప్పటికే అమలు చేశామని, దానిలో 2 లక్షలు రుణమాఫీ చేయడం ఎంతో సాహసోపేత నిర్ణయం అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ సత్యం కమిషనర్ తో కలిసి శ్రీధర్ రావు అనే వ్యక్తిని నియమించుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆనంద్ కుమార్ ఆరోపించారు. కల్వకుర్తికి పట్టిన పీడ సత్యం అని ఆనంద్ కుమార్ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఒక వార్డు కూడా గెలిచే పరిస్థితులు లేవన్నారు. రాక్షస పాలన కూలదోషి ప్రజా పాలన తెచ్చుకున్నామని నాయకులు స్పష్టం చేశారు. విద్యా సంస్థలను సైతం పట్టించుకోకుండా సొంత డబ్బులతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేను విమర్శించడం మానుకోకపోతే బీఆర్ఎస్ నేతలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ లక్ష్మీ చిన్న రాంరెడ్డి, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఎజాజ్, బాలు నాయక్, రవీందర్, నాయకులు పసుల సుదర్శన్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జిల్లెల్ల రాములు, షాన్ వాజ్ ఖాన్, సంజీవ్ కుమార్ యాదవ్, రామకృష్ణ, చిన్న, రామరాజు, రేష్మ, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని జిల్లా కేంద్రంలో సిపిఎం కార్యకర్తల నిరసన

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసే భాగంలో భాగంగా మహాలక్ష్మి ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ ఫ్రీ బస్సు సౌకర్య ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో సరైన బస్సు లు లేకపోవడం వల్ల ప్రయాణికు తీవ్రమైన అయిన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూసిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో సోమవారంనిరసన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫ్రీ బస్సు సౌకర్యం వల్ల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని బస్సులు సరైన రీతిలో లేకపోవడం వల్ల ఏదైనా ఒక బస్సు వస్తే ఆ బస్సులో విపరీతమైన రద్దీ ఉండటంవల్ల అనేకమంది ప్రవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారని ఆయన అన్నారు అందులో భాగంగా ఫ్రీ బస్సులో మహిళల రద్దీ వల్ల పురుషులకు సరైన సీట్లు లేకపోవడంతో అటు వారు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సుల సంఖ్యను పెంచి ప్రతి ఒక్క మారుమూల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో రవాణా రంగా కార్మికులకు జీవన బ్రతుకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు కే గీత సిపిఎం జిల్లా నాయకులు పొదిల రామయ్య కార్యకర్తలు లింగం వెంకటేష్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళ నైపుణ్యంతో ఆర్థిక స్వావలంబన సాధించాలి

### - తెలంగాణ రాష్ట్ర హస్తకళ శాఖ పిఓ గౌతమ్ దత్త - వెదురు డిజైనింగ్ శిక్షణ శిబిరం ప్రారంభం



**లింగాల, మేజర్ న్యూస్:** శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతున్న దశలో వెదురు ద్వారా కొత్త తరహాలో డిజైన్లను లను తయారుచేసి ఆర్థిక స్వలంభాన సాధించాలని తెలంగాణ హస్తకళ శాఖ పిఓ గౌతం దత్త అన్నారు.వెదురు ద్వారా పనిముట్లు తయారు చేయు వారికి కొత్త పద్ధతిలో డిజైన్లు చేసి ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెలరోజుల వెదురు డిజైనింగ్ శిక్షణ శిబిరాన్ని ఆయన సోమవారం లింగాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాతృభూమి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు రమాకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా లభించే వెదురుతో అనేక రకాలుగా ఇంటీరియర్ డిజైన్లు, షోకేస్ బొమ్మలు, ఆట వస్తువులు, సాంప్రదాయ వస్తువులు తయారు చేసినట్లయితే అధిక రాబడి సాధించవచ్చునని సూచించారు. వెదురు ఆధారంగా ఈ వృత్తి పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారు ప్రస్తుత మార్కెట్ కు అనుగుణంగా నవీన రీతిలో హస్తకళ నైపుణ్యాన్ని సాధించడానికి ఈ శిక్షణ దోహదపడుతుందని అందరూ నేర్చుకుని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. హైదరాబాద్ హస్తకళల కార్యాలయ ఇన్చార్జి చంచల్ పల్ మాట్లాడుతూ 30 మందికి మాత్రమే శిక్షణకు అవకాశం ఉంటుందని ,ప్రతి రోజు వచ్చు వారికి రోజు రు.300 ఉపకార వేతనం కూడా అందజేస్తామన్నారు. కావున ప్రతిరోజు శిక్షణ తీసుకోవాలని కోరారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం అదృష్టంగా భావించాలని హస్తకళల ఎంపైర్ డిజైనర్ మోహన్ కన్నా, ట్రైనర్ జోగ్రిగల కృష్ణయ్య అన్నారు. మాతృభూమి సంస్థ ద్వారా మినిస్టర్ ఆఫ్ టెక్స్టైల్ సహకారంతో శిక్షణ కార్యక్రమాన్ని అందరూ సద్వియోగం చేసుకోవాలని కోరారు. 30 మంది శిక్షణార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాతృభూమి ఫౌండర్ శ్రీమతి మంజుల, గ్రామస్తులు ఆదిశేషయ్య, వెంకట్, కీర్తి రవి, పిల్లి రాజు, పేరామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కిష్టాపూర్ మహిళలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం , రైతులకు 2 లక్షల రుణమాఫీ , ఉచిత కరెంటు, ఉచిత గ్యాస్ కలెక్షన్ మొదలగు పథకాలపై ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావాలి నరహరి ముదిరాజ్ , కిష్టాపూర్ మాజీ సర్పంచ్ చిట్టెం దామోదర్ రెడ్డి, ఎలుక బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎఐసిసి స్టేట్ కోఆర్డినేటర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన ఎంగరి గల్ల గోకారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి 3000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని మానవతాదృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు హెూటల్ శ్రీను, బెంజిమెన్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## పద్మమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో నివాసం ఉండి గత కొన్ని రోజుల క్రితం శరీరానికి మంటలు అంటుకొని మృతి చెందిన పద్మమ్మ కుటుంబాన్ని సోమవారం రోజు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పరామర్శించాడు. గత కొన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆదోని నియోజకవర్గ కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం ఆ ప్రాంతంలో దేవుని దర్శనానికి వెళ్లిన పద్మమ్మ అతని కుమారుడు దేవుని దర్శనం చేసుకున్న అనంతరం రాత్రి సమయంలో దేవుని సన్నిధిలోని నిద్రిస్తుండగా అకస్మాత్తుగా ఆ ప్రాంతంలో బాణ సంచాల మంటలు రావడంతో ఒక్కసారిగా ఆమె శరీరానికి మంటలు అంటుకోవడంతో అక్కడే ఉన్న కుమారుడు ఆమె శరీరంపై అంటుకున్న మంటలను ఆర్పడానికి ప్రయత్నించగా కుమారునికి చేతికి కాళ్లకు గాయాలు కావడంతో పద్మమను కర్నూల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించడానికి ఆస్పత్రిలో చేర్పించారు పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందడం జరిగింది. కుటుంబానికి పెద్ద దిక్కు లేకపోవడంతో సోమవారం రోజు ఎమ్మెల్యే విజయుడు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని కుమారునికి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన గోకారం (63) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న కేతేపల్లి వెంకటయ్య నాయకులు చంద్రశేఖర్ తెలుగు బాలయ్య కొంకలు వెంకటేష్ బైండ్ల భాస్కర్ కొంకలి రవి శ్రీశైలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రైతు సమితి మాజీ మండల అధ్యక్షులు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గుంపాల నర్సమ్మ అనే వృద్ధురాలు సోమవారం మరణించింది విషయం తెలుసుకున్న రైతు సమితి మాజీ మండలాధ్యక్షుడు నెలికంటి మహేశ్వర్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బాలస్వామి పర్వతాలు దాసరాజు గుంపాల శివానంద్ తదితరులు ఉన్నారు.

# మాకు న్యాయం చేయండి

### - తాసిల్దార్ కలెక్టర్‌ను కోరిన బాధితులు - సమాధుల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు

### - 1982లోనే స్థలాన్ని అమ్మిన బజార న



**అలంపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో సర్వే నంబర్ 294/%దీ% లో ఉన్న కళ్ళం దొడ్డి 24 గంటల స్థలాన్ని బుక్కాపురం గ్రామానికి చెందిన బోయ సుంకన్న కుమారుడు బజరన్న 1982 జూలై మూడో తేదీన అదే గ్రామానికి చెందిన పి అడివప్ప గౌడ్ తండ్రి బిచ్చన్న గౌడ్ లకు కళ్ళం దొడ్డి మొత్తం 24 గుంటలు ఉన్నదని అప్పటి ధర ప్రకారం ఒక గజానికి రూపాయల 5.50 పైసల ప్రకారం మా తండ్రి అయినా అడివప్ప గౌడు కు బోయ సుంకన్న కుమారుడు బజరన్న తన అవసరాల నిమిత్తమై అమ్మడం జరిగిందని అడివప్ప గౌడ్ కుటుంబ సభ్యులు ఈనెల 14వ తేదీ తాసిల్దార్ కార్యాలయంలో విన్నవించుకున్నారు. అలాగే 19వ తేదీ కూడా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కు వినతి పత్రం సమర్పించి బుక్కాపురం గ్రామంలో బజరన్న అమ్మిన 24 గుంటల స్థలాన్ని అక్రమంగా వారి కుమారులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కలెక్టర్ దృష్టికి అడివప్ప గౌడ్ కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ వెంటనే తాసిల్దార్ మంజులకు ఫోన్ చేసి సర్వే నెంబర్ 294/%దీ% కళ్ళం దొడ్డిలో లో ఉన్న సమస్యను సర్వే చేసి రిజిస్ట్రేషన్ ఆపాలని తెలుపగా కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోకుండా 14వ తేదీ బజరన్న కుమారులకు రిజిస్ట్రేషన్ తాసిల్దార్ చేయడం జరిగిందని అడివప్ప గౌడు కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు. ఈ సర్వే నంబర్లు మా అమ్మ మా కుటుంబ సభ్యులకు చెందిన సమాధులు ఉన్నాయని 24 గుంటలలో ఉన్న సర్వే నంబర్ 294/%దీ% లో మా కుటుంబ సభ్యులతో పాటు ఉన్న సమాధులు మరియు వేరే వారి కళ్ళం దొడ్లు ఎద్దుల మాలలు ఉన్నాయని సర్వే చేయకుండా ఆలంపూర్ తాసిల్దార్ అధికారులు అమ్మిన వ్యక్తులకే 24 గంటల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడం చాలా అన్యాయమని వాపోయారు. పూర్వికులు చనిపోయిన శవాల సమాధులను పరిశీలించకుండా పట్టి స్థలాన్ని అధికారులు అమ్మిన వ్యక్తులపై రిజిస్ట్రేషన్ చేయడం ఎంతవరకు సబబు అని తాసిల్దార్ అధికారులను కొన్న వ్యక్తులు ప్రశ్నిస్తున్నారు. మా తండ్రి అయినా అడివప్ప గౌడ్ 24 గుంటల స్థలాన్ని కొన్న డాక్యుమెంట్లను తాసిల్దార్ కు చూపించడం జరిగిందని పూర్తిస్థాయిలో విచారణ చేసి న్యాయం చేయాలని బాధితులు తాసిల్దార్ను కోరిన నిజమైన కొన్న బాధితులకు ఎలాంటి న్యాయం జరగలేదని బాధితులు వాపోయారు. మాకు న్యాయం జరిగే వరకూ ఆలంపూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని బాధితులు తెలిపారు. కళ్ళం దొడ్డిలో ఉన్న 294/బి సర్వే నంబర్లు నాలుగు సమాధులు ఉన్నాయని పట్టి స్థలంలో కూర్చున్న సేవల సమాధులపై తాసిల్దార్ అధికారులు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని కనీసం ఆ స్థలంలో సమాధులు ఉన్నాయా లేదా అని విచారణ కూడా చేయకుండా అమ్మిన వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయడం ఎంతవరకు సభ పని అధికారులను ప్రశ్నిస్తున్నారు . ఈ విషయమై తాసిల్దార్ మంజులను ఫోన్లో వివరణ కోరగా తాసిల్దార్ మంజుల స్పందించలేదు.

## మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం : పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని కల్వకుర్తి ముస్లీం జేఏసీ సభ్యులు పేర్కొన్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి చెందిన రామగిరి మహారాజ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలో ముస్లీం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పాతబస్తీ నుండి పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామగిరి మహారాజ్ పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంత రామగిరి మహారాజ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యుల పట్ల అవమానకర తప్పుడు వ్యాఖ్యలను చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. రామగిరి మహారాజ్ మాటలు మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు వల్ల దేశంలో మత విద్వేషాలు జరిగే ప్రమాదం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ముస్లీం సమాజానికి రామగిరి మహారాజ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఏజాస్, తహేర్‌అలీ, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సత్తార్, ముస్లీం జేఏసీ నాయకులు పప్పు, మసూద్, ఖాదర్, విక్కి, సోఫి, ఖాదర్, సలాం, సోఫీ, ఖుద్దుస్, అఖిల్, తదితరులు ఉన్నారు.

## మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

### - టిపిసిసి అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్



**అమరచింత, మేజర్ న్యూస్:** భారతరత్న మదర్ థెరిస్సా యొక్క 114 వ జయంతి వేడుకలను సోమవారం అమరచింత మండల కేంద్రంలో నవోదయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరచింత పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న మదర్ థెరిస్సా విగ్రహానికి కేశం నాగరాజు గౌడ్, పురపాలక చైర్ పర్సన్ వి. మంగమ్మ, నవోదయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్యాంసుందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నవోదయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ మానవతా మూర్తి మదర్ థెరిస్సా స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సామాజిక సేవలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నతనం నుంచి మదర్ థెరిస్సా సామాజిక సేవలను అలవర్చుకొని ప్రజలకు ఘనంగా సేవలందించిన మహా మానవతా మూర్తి అని నాగరాజు గౌడ్ కొనియాడారు. మదర్ థెరిస్సా యొక్క ఆశయాలను అందరూ కొనసాగించాలని ఆయన కోరారు. అనంతరం నవోదయ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాల పంపిణీ చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు నాగభూషణం గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన గోపి రజక



**ఐజ మేజర్ న్యూస్:** గోడకూలి దుర్మరణం చెందిన చిన్నారి శ్రీకృతి కుటుంబాన్ని గోపి రజక సోమవారం రోజు పరమర్శించారు. చిన్నారి తల్లి రేవతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఐజ పట్టణంలోని నివాసమట్టున చాకలి రేవతి నరసింహులు దంపతులకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతానం ఉన్న ఈనెల 20వ తేదీ క్యూన్షన్ భారీ వర్షాలకు గొడకూలి చిన్నారి శ్రీకృతిపై పడడంతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అందరిని కన్నీరు గాడ్చిందని వారి సందర్భంగా అన్నారు. ఐజ ఎమ్మార్వో తో గోపి రజక ఫోన్లు మాట్లాడి కుటుంబానికి నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందేలా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు త్వరలోనే ఆ కుటుంబానికి నష్టపరిహారం ప్రభుత్వం తరపున అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్కు పంచనామా చేసి పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటికల బండలయ్య జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు జిల్లా నాయకులు పేపర్ నరసింహులు నగేష్ తిమ్మప్ప తిరుమలేష్ శివన్న తాండపర్తి శివ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కరాటే బెల్టుల అందజేత



**మక్తల్ మేజర్ న్యూస్ :** మాస్టర్స్ బోడోఖాన్ కరాటే స్పోర్ట్స్ మఖ్తల్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు కరాటే బెల్టు టెస్టులు నిర్వహించి, బెల్టులతోపాటు సర్టిఫికెట్ లను పంపిణీ చేసినట్లు ఛీఫ్ సయ్యద్ ఇస్మాయిల్, ఇన్ స్ట్రక్టర్ ఎండీ ఆరిఫ్ తెలిపారు. అంతకుముందు విద్యార్థులు మీద బండరాయి పెట్టుకుని పగలగొట్టడం వంటి సాహసోపేత విన్యాసాలు ప్రదర్శించారు. కరాటేతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని అన్నారు. గత 35 సంవత్సరాల నుంచి కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కరాటేను తప్పనిసరి చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ విద్యార్థులు షహిస్తా జబీన్, నందిని, తజముల్, విష్ణు, ఇతర బెల్టులను ప్రగ్నిక, నేహ ,అన్వర్, వెన్నెల, శృతి, సిద్దార్థ, వర్మ, శ్రీనిధి, షీమా, అమీన్, నేహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రెండు రోజులపాటు ధ్వజస్తంభ, బొడ్రాయి, కలశ స్థాపన ఉత్సవాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాకేంద్రంలోని అశోక్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో బజరంగ్దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ధ్వజస్తంభ, బొడ్రాయి స్థాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కుంటిమారి నర్సింహులు, అధ్యక్షులు అమ్మపల్లి చెన్నారెడ్డి తెలిపారు. మొదటిరోజు మంగళవారం గోపూజ ధ్వజారోహణం యాగశాల ప్రవేశం శిఖర కలశం బొడ్రాయి ఊరేగింపు గొడుగు గేరీ అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి అశోక్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయం వరకు శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజలు, మృత్యుంజయ హెూమము, పూర్ణాహుతి, దాన్యాధివాసము, భజన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. రెండవ రోజు బుధవారం యాగశాల ప్రవేశం ధ్వజస్తంభ, బొడ్రాయి, కలశ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ప్రతిష్టాపన కార్యక్రమాల అనంతరము అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు ప్రతిష్టాపన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

## పీస్ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయండి

### : రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఉదయం 10 గంటలకు శాంతి సమావేశం నిర్వహించను న్నట్లు ఎస్ఐ రవి నాయక్ పేర్కొన్నారు. సమావేశానికి రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన యువజన సంఘాల సభ్యులు, వినాయక మండప ఏర్పాటు నిర్వాహకులు, ఆయా గ్రామాల యువకులు, పెద్దలు హాజరై పీస్ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీసు వారి సలహాలు, వినాయక చవితి మండప ఏర్పాటు నిర్వాహకుల సలహాలు, సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయమై ఈ పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎస్ఐ రవినాయక్ తెలిపారు.

## మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని గౌరారం గ్రామ శివారులో గల మల్లికార్జున బండపై వెలసిన పురాతన మల్లికార్జున స్వామి విగ్రహానికి సోమవారం సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మరియు భక్తులు రైతులు ప్రజల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించినట్లు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ బహుళ అష్టమిరోజున మల్లికార్జున స్వామి కి రుద్రాభిషేకము నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు అనంతరం అన్న ప్రసాదాల వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్యతో పాటు, ఆలయ పురోహితులు భూషణయ్య, శేఖర్ అప్పయ్య, సాంబయ్య, మల్లేష్ బాబు, కుమ్మరి బాలస్వామి, మధు, పరిసర గ్రామాల ప్రజలు రైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పూజారి చక్రపాణిని అరెస్ట్ చేయండి - ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** మాగనూరు మండలం ముడుమాల్ గ్రామంలో దళిత జంటను అడ్డుకొని, నవ దంపతులను అవమానపరిచిన ఆలయ పూజారి చక్రపాణి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆత్మకూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో ఆలయ పూజారిగా విధులు నిర్వహిస్తూ కుల దూషణకు పాల్పడిన చక్రపాణి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుదండు శ్రీనివాస్, నాయకులు సోంబాబు, అజ్జపాగ మాసన్న, దేవరపల్లి కురుమన్న, హమాలి సంఘం అధ్యక్షులు రాజు, నెల్విడి అంజి, హెూటల్ పరమేష్, శేఖర్, హమాలీ కుర్మన్న, రిక్షా కూర్మన్న, ప్రకాష్, దశరథ,జూరాల మధు, మోట్లంపల్లి శ్రీను, తదితరులు ఉన్నారు.

## మానవతావాది మదర్ థెరిస్సా

### - మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్



**వనపర్తి టౌన్, మేజర్న్యూస్:** నిస్సహాయులకు నిరుపేదలకు ప్రేమ అమృతాన్ని పంచిన దైవదూత, మానవతామూర్తి, దయామయురాలు, పేద ప్రజలకు ఆత్మబంధువు ప్రజా సేవలో గొప్పదనాన్ని చాటిన మాతృమూర్తి, మానవతావాది మదర్ థెరిస్సా అని మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మానవతా మూర్తి మదర్ థెరిస్సా 114వ జయంతిని మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలోలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిస్సా మన పాలిట దేవతామూర్తి తరతరాలకు ప్రేమను నింపి నా ,ప్రేమ మూర్తి యుగానికి స్ఫూర్తి ప్రదాత విశ్వమాతగా ఎదిగిన నోబెల్ బహుమతి పొంది రామన్ మెగసెసే అవార్డును పొంది పద్మశ్రీ గా వికసించి భారతరత్నగా వెలిగిన మహెూన్నత మానవతామూర్తి మదర్ థెరిస్సా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజు గిరిరాజా చారి, కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటినరసింహ శర్మ, మండ్ల దేవన్న నాయుడు తెలంగాణ వాల్మీకి సేవా సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్, ప్రజా గాయకుడు బలేమియా, కళాకారుడు పానుగంటి, తగవుల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు, ఉపాధ్యాయులు వడ్డేమాన్ క్రాంతి కుమార్, యుటిఎఫ్ నాయకుడు వెంకటేష్, ఎంఈఎఫ్ నాయకుడు రాంబాబు, వడ్డేమాన్ రాముడు వాల్మీకి సంఘం నాయకుడు కృష్ణయ్య, బుడగజంగాల హక్కులసమితి నాయకుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఆదివారం రోజు విద్యుత్ స్తంభం పడి మృతి చెందిన మహేష్(4) కుటుంబానికి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం రోజు అలంపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. చిన్నారి మహేష్ పై విద్యుత్ స్తంభం పడి మృతి చెందడం చాలా బాధాకరమని కుటుంబానికి తీరని లోటు అని కుటుంబ సభ్యులకు అన్ని విధాల ఆదుకొని ప్రభుత్వం నుండి రావలసిన సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేస్తామని ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తక్షణమే కుటుంబానికి ధైర్యం చెప్పాలని ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సహాయం త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని వారికి ధైర్యం నింపాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకు తెలిపారు. అలంపూర్ మున్సిపాలిటీలో ఉన్న పదివార్డుల్లో శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను విద్యుత్ అధికారులు గుర్తించి పాడైపోయిన పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులు తక్షణమే పనులను చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా విద్యుత్ ఎస్ ఈ తో మాట్లాడి మరోసారి పట్టణంలో ఎలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్న ది కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ తెలిపారు. అలంపూర్ విద్యుత్ అధికారులు కూడా పాత స్తంభాలను గుర్తించి వాటిని తొలగించి వెంటనే కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఇస్మాయిల్ కోరారు. మృతిచెందిన మహేష్ తల్లిదండ్రులకు అన్ని విధాల అండగా నిలిచి వారిని ఆదుకుంటామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనా దారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.. ఏఎస్ఐ





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు జిల్లా కేంద్రంలో ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రజలు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని, తొందరపాటుతనంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనాలు నడిపే సమయంలో తగిన పత్రాలు కలిగి ఉండాలని కోరారు. వాహనాలకు నెంబర్ పెట్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఏఎస్ఐ తెలిపారు.

## సెప్టెంబర్‌లో తాలుకా స్థాయి చెస్ పోటీలు



**కోస్గి, మేజర్ న్యూస్ :** కోస్గి మండల కేంద్రంలో గతనెల అంతర్జాతీయ చెస్ దినోత్సవం నుంచి 8 వారాలుగా ప్రతి ఆదివారం సెలవు దినాల్లో ఉచితంగా చెస్ శిక్షణ నిర్వహిస్తున్నారు. విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు సెప్టెంబర్ రెండో వారంలో తాలుకా స్థాయిలో విద్యార్థులకు చెస్ పోటీలను నిర్వహిస్తామని ఇందుకు విద్యార్థులు సిద్ధం కావాలని నిర్వాహకులు సూచించారు. ఈ పోటీల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో పాటు ఆసక్తిగల విద్యార్థులు అందరూ పాల్గొనచ్చని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణ రెండు విభాగాల్లో ఉంటుందని ప్రాథమిక స్థాయి విద్యార్థులకు, ఉన్నత స్థాయి విద్యార్థులకు వేరువేరు విభాగాలుగా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందిస్తామని తెలియజేశారు. చెస్ ఉచిత శిక్షణ శిక్షకులు ఆనంద్, శివప్రసాద్ సలహాదారుడు వీరు మల్లేష్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి, మద్దూర్, కొడంగల్ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో చెస్ క్రీడాకారులు పోటీలకు హాజరు కావాలని వారు కోరారు.

## ప్రమాదకరంగా అండర్ గ్రౌండ్ వాటర్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం చాగాపురం వెళ్లే ప్రధాన మార్గంలో రైల్వే స్టేషన్ సమీపంలో నీ రైల్వే ట్రాక్ అండర్ గ్రౌండ్ క్రింద రెండు రోజుల కురుస్తున్న వర్షం కారణంగా ఆరు అడుగుల వరకు నీరు నిలిచిపోవడంతో విధులకు వెళున్న ఉద్యోగస్తులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఒక ఉపాధ్యాయుడు ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డు పెట్టకపోవడంతో నీటి తీవ్రత తెలియకపోవడంతో దాటుదాము అనుకుని కారులోకి నీరు చేరి మధ్యలోనే ఆగిపోయింది అప్రమత్తమై బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ తరహా ఘటనలు జరగకుండా ముందస్తు అధికారులు అండర్ గ్రౌండ్ లో నీరు చేరినప్పుడు. ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టి అండర్ గ్రౌండ్ లోని నీరుని తొలగించాలని ఆయా గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

## మంత్రి జూపల్లితో జిల్లాలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఇటీవల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ ఎన్నికైన విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో మంత్రి జూపల్లి ని కలిసి తన ఎన్నికలకు పూర్తిస్థాయిలో సహకరించి నందుకు శాలువా, పుష్పగుచ్చంతో మంత్రి జూపల్లి కృష్ణారావును సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావుతో జిల్లాలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. జిల్లాలోని సహకార సంఘాల బలోపేతానికి, రైతన్నలకు రుణ మంజూరు పట్ల తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై వారు చర్చించుకున్నారు.

## జడ్చర్ల అభివృద్ధికి 70 కోట్ల ప్రతిపాదన : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.70 కోట్లు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లుగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు. జడ్చర్లలో నూతన ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 కోట్ల నిధులు మంజూరు అయిన వెంటనే జడ్చర్ల మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో సీసీ రోడ్స్, అండర్ డ్రైనేజీలను నిర్మాణం చేసి ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపాలిటీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఎక్కడ చూసినా వాళ్ళ అనుచరులు దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. వంద పడకల ఆసుపత్రిని వర్షపు నీరు నిలిచే చోట నిర్మించారని అన్నారు. ఆసుపత్రిలో కూడా సిబ్బంది కొరత ఉందని గుర్తు చేశారు. తొందర్లోనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి కావలసిన సిబ్బందిని నియమించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఒక్కొక్కటిగా సమస్యలను తీర్చుకుంటూ జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన మండల మాజీ ఎంపీపీ విజయ్ కుమార్





**ధరూర్ మేజర్ న్యూస్:** గట్టు మండల పరిధిలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుండి నీటిని బయటికి పోయే విధంగా తీస్తున్న సమాంతర కాలువ పనులను పరిశీలించిన మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ ఇప్పటికే కాలువ తీసే పనులు లేట్ అవుతున్నందున త్వరితగతిన కాల్వ పనులు పూర్తిచేసి రిజర్వాయర్ లోకివచ్చే వాగులు వంకలు కాలువ ద్వారా వచ్చేనీళ్లను చిన్నోనిపల్లి గ్రామంలోకి రాకుండా వచ్చే నీళ్లు వచ్చినట్లు బయటికి పోయే విధంగా తగిన ఏర్పాట్లు తొందరగా కాల్వ తవ్వే పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారును మరియు అక్కడ ఉన్న ఇరిగేషన్ ఇంజనీర్ తో మాట్లాడడం జరిగింది ఇప్పటికే పూర్తయ్యాదని కానీ లింగాపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు ఆటంకపరుస్తున్నందున కాస్త లేట్ అయిందని వారిని ఒప్పించడం కూడా జరిగిందని దాదాపు ఇవాళ సాయంత్రం కల్లా పనులు పూర్తి చేస్తామని ఇరిగేషన్ ఇంజనీర్ ఉపేందర్ తెలిపార. మాజీఎంపీపీతో పాటు చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన రైతులు కే నరసింహులు జయరాం గౌడ్, డి బజారి రమేష్ ,వడ్డే నాగన్న,తదితరులు ఉన్నారు.

## నరసింహ గౌడ్‌ని పరామర్శించిన మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నర్సింహ గౌడ్ కుమారుడు అమృత్ గౌడ్ (24) గత వారం తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని, మాజీమంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్. మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు మహబూబ్ నగర్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి జుట్ల శంకర్,అశోక్ గౌడ్ తదితరులు పరామర్శించారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి అంశాలపై ఉప ముఖ్యమంత్రితో చర్చించారు. అనంతరం ఇటీవల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ అధ్యక్షులుగా నియమితులైన విష్ణువర్ధన్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి ని కలిసి తన డిసిసిబి చైర్మన్ ఎన్నికకు పూర్తిస్థాయిలో సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి విష్ణువర్ధన్ రెడ్డిని అభినందించారు. సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : పాన్‌గల్, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్, ఖిల్లాఘణపురం, ఏదుల.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
7702532903,
8008622757